# సిన్సియారిటీ

## మంత్రవాది మహేశ్వర్

కృష్ణమూర్తి మంచి సిన్సియర్ వర్కర్.

ప్రభుత్వ కార్యాలయాలలో అంత సిన్సియారిటీ బహుశా ఏవరికీ వుండదన్నా ఆశ్చర్యం లేదు.

—పనిమీద ఎంత శ్రద్ధ చూపిస్తాడో అంత ఖచ్చితం. దాంతో కొన్ని సమస్యలూ ఎదుర్కోవలసి వచ్చేది ఆఫీసులో.

—శలవు ఎంతో అవసరమైతేనే కానీ పెట్టడు. ఎన్నోసార్లు అతని ఎర్న్‌డ్ లీవ్ లాప్స్ అయిపోవడం కూడా జరిగింది,

—అబద్ధమాడడు


—చాడీలు చెప్పడు

—లంచం పుచ్చుకోడు

—ఆఫీసులో నిద్రపోడు.

—కాకాపట్టడు. — ఇలాంట గుణాలుండబట్టే పదిహేనేళ్ళ నుంచి గుమాస్తా స్థాయి నుంచి ఎదగలేక పోయావు అన్నారు కొందరు. దానికి తను ఒప్పుకోలేదు.

చదివిన ఎం.ఎ, మేధమేటిక్స్, థియేటర్ ఆర్ట్స్ డిప్లొమో, సంగీత పరిజ్ఞానం ఏమీ పెద్దగా ఉపయోగపడలేదు. అందుకు మూర్తి బాధపడనేలేదు




చాలా మంది ఆఫీసర్లు మారారు. అందరితో అన్ని వేళలూ ఫర్‌గా వుండకపోయినా, వారి చేతే కొన్ని సార్లు పొగడబడ్డాడు కూడా.

కృష్ణమూర్తి పన్జేసే ఆఫీసుకి కొత్త ఆఫీసర్ ఆంజనేయుల్ని వేశారు.

కృష్ణమూర్తి 'ఖచ్చితం' — ఆయనకి, ఆఫీసరుకి 'అభిప్రాయభేదం' తీసుకొచ్చింది.

ఇతగాడు 'యస్' అన్న కొన్నింటికి అతను 'నో' అనేవాడు వర్క్ డిలే అయ్యేది. దాంతో కృష్ణమూర్తి రూల్ నోట్ చేసేవాడు. దాంతో ఆఫీసర్ 'అగ్గిరాముడు' అయిపోయేవాడు.

మొత్తానికి కృష్ణమూర్తి కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్ పాడు చేస్తానని బెదిరించాడు ఒకసారి.


"మీ యిష్టం... నేను ఏతప్పు చేయలేదు. రూల్స్‌కి వ్యతిరేకంగా నేనే పనీ చేయను. మరొకరితో చేయించుకోమనడమే మీకు నచ్చకపోతే అదే నా యారోగెన్సీ అయితే దానికే మీరు సి. ఆర్. పాడు చేయదల్చుకుంటే చేసుకోండి. దానివల్ల నాకొచ్చే ప్రమోషన్ ఆగిపోదు. ఇంత వరకూ సి.ఆర్.లో ఏ మచ్చా లేదు. ఒక వేళ మీ చేతితో రెడ్‌మార్క్ పడితే నా సిన్సియారిటీని ఒక రకంగా చంపి యారోగెంట్‌గా నన్ను మార్చిన ఘనత మీకేదక్కుతుంది. కానీ.., నో. అదీ దక్కనివ్వను. ఒకటే మాత్రం గుర్తుంచుకోండి. మీరు పెట్టే రెడ్‌మార్క్ వల్ల నా సిన్సియారిటీని పోగొట్టు కొని ప్రభుత్వాన్ని మోసం చేయలేను. మీయిష్టం" అని చెప్పేసి వెళ్ళిపోయాడు కృష్ణమూర్తి. '

ఆఫీసర్ ఆంజనేయులు తీవ్రంగా ఆలోచించాడు. సి. అర్. పాడుచేయడానికి ఎక్కడా అవకాశం కనిపించలేదు నిజానికి.

ఆఫీసర్ ఏంజేయలేదు అనే ఆత్మస్థైర్యం కృష్ణమూర్తిలో వుంది. ఏ తప్పూ చేయని

# సుభాషితాలు


విద్యాదదాతి వినయం
వినయా ద్యాతి పాత్రతామ్!
పాత్రత్వాత్ ధనమా ప్నోతి
ధనాద్ధర్మం తతఃసుఖమ్!!




విద్య వినయాన్ని కలుగచేస్తుంది వినయం అర్హతను కలిగిస్తుంది అర్హత వలన ధనం దొరుకుతుంది ధనంతో ధర్మకార్యం చేయగలుగుతాం. ధర్మం వలన మనకు సుఖం అబ్బుతుంది

* * *

రూపంజరా, సర్వసుఖాని తృష్ణా
ఖలేషు సేవా పురుషాభిమానమ్!
యాంచా గురుత్వం, గుణమాత్మ పూజా
చింతా బలం, హంత్యదయాచ లక్ష్మీమ్!!




ముసలితనం అందాన్ని పాడు చేస్తుంది. పేరాశ సుఖాన్ని దూరం చేస్తుంది. దుర్మార్గుల సేవ ఆత్మాభిమానాన్ని పోగొడుతుంది. ఇతరులను యాచించడం గౌరవాన్ని తగ్గిస్తుంది. తన్ను తాను పొగడుకోవడం గుణాన్ని హరిస్తుంది చింత బలాన్ని తగ్గిస్తుంది నిర్దయ సంపదను నాశం చేస్తుంది

—ఆయుర్వేద శిరోమణి రాజరాజేశ్వరశర్మ

వాడిని ఆ భగవంతుడు ఆదుకుంటాడనే దైవ భక్తి వుంది.

వారం గడిచింది.

కృష్ణమూర్తిని హైదరాబాదు నుంచి అనంతపురంకి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నట్లు ఆర్డర్స్ టైపయ్యాయి.

దానికి ఆంజనేయులు ప్రయోగించిన ట్రిక్కు—

—కృష్ణమూర్తి సి. ఆర్. పాడుచేయడానికి ఎక్కడా వీల్లేదు. ప్రతీ ఆఫీసర్ ఎక్సలెంట్ రిపోర్ట్సు యిచ్చారు. తప్పంటూ పట్టుకుంటే అతని వర్క్‌లోనే పట్టుకోవాలి. అది ఎలాగూ కుదరదు. పోనీ మిస్టేక్ కావలసి కమిట్ చేయిద్దామంటే చేయడు. నాలుగు దులిపేసి మరీ పోతాడు. ఎలాగా— పోనీ పూర్‌ఫెలో అని వదిలేస్తే... నో—నో.

—ఆ రోజున తను అన్నమాటకు అర్థం లేదని ఆంజనేయులకి తెలుసు. అయినప్పటికి మరో యిద్దరు ముందర అతనన్న ధోరణి హర్ట్ చేసింది. ఆ కోపం పోలేదు. కృష్ణమూర్తి

## సిన్సియారిటీకి.....

అన్నది రైటా కాదా అన్నదికాదు పాయింటు. తను ఫీలౌడం... ఆంజనేయులుకి తనపైపై ఆఫీసర్లకి ఎలాంటి యిమ్‌ప్రెషన్ వుందో తెలుసు.

—పోస్ట్ వేయించడానికి లంచం తీసుకున్న సంగతి.

—బాటిలిచ్చి పనులు చేయించుకునే పెద్దలతో వున్న పరిచయాల సంగతి.

—ఒకసారి కొత్తగా చేరిన స్టెనోని ఆఫీసవర్స్ తరువాత బలవంతం చేయబోయిన సంగతి.

—ఆఫీసు వాహనాలని ఫామిలీకోసం వాడుకుంటున్న సంగతి... ఇన్నీ తెలిసినా సరియైన ఆధారాల్లేక, అధికారి కావడంచేత వెలుగులోకి రాలేదు...ఉద్యోగం ఊడలేదు.

—ఇటువంటి బ్యాక్‌రౌండ్ వున్న తను ఏదైనా రెడ్‌మార్క్ వేసినా నిలబడుతుందన్న నమ్మకం లేకపోవడంతో పైకి యిలా వ్రాశాడు.

కృష్ణమూర్తిలాంటి వర్కర్‌ని యింత వరకూ చూడలేదని అంత సిన్సియారిటీ అందరిలోనూ వుంటే ఆఫీసుల్లో వర్క్ పెండింగ్ అనే కొశ్చనేలేదని (అదని యిదనీ ఆకాశానికి ఎత్తేసి) అనంతపురంలో కొత్తగా ప్రారంభించే ప్రాజెక్ట్ వర్క్‌కి కృష్ణమూర్తిలాంటి వారి అవసరం వుంది కనుక అతనిని అక్కడికి బదిలీ చేయవలసిందిగా పై అధికార్లకి వ్రాశాడు.

—తప్పించుకోవడానికి ఏ మంత్రిగారికీ చుట్టం కాదు.

—మనసుల్ని మార్చే ఆర్థికస్తోమత తనకి లేదు.

—తనమీద కక్షతో 'అధికారం' ఈ పని చేసిందని న్యాయంకోరితే ఫలితం వుండడానికి తను వెనుకబడ్డ తరగతివాడూ కాదు.

ట్రాన్స్‌ఫర్లే జరగని డిపార్ట్‌మెంట్‌లో సిన్సియారిటీకి 'అధికారం' చేసిన సన్మాన మనుకున్నాడు కృష్ణమూర్తి.

టైప్ అయిన ఆర్డర్స్ ఆరోజే యివ్వలేదెందుకో...

★ ★ ★

ప్యూన్ వచ్చి 'మూర్తి సాబ్ మిమ్మల్ని ఆఫీసరుగారు రమ్మంటున్నారు' అనగానే లేచి ఆఫీసర్ గదివైపు నడిచాడు.

సూచాయిగా తెలిసిన స్టాఫ్ చాలా ఫీలయ్యారు.

నాలుగు జాలికబుర్లు మూడు గాలికబుర్లు చెబుతూ కాగితం చేతికిచ్చాడు. తప్పంతా పైవాడిదంటూ—తను తప్పించుకున్నాడు ఆంజనేయులు.

అందుకు కృష్ణమూర్తి ఒక నవ్వునవ్వాడు.

ప్యూన్‌ని పిలిచి కాఫీ ఆర్డర్ చేశాడు

'కొశ్చన్‌మార్క్' ఆఫీసర్ ముఖంలో యిరుక్కుపోయి వుండగానే చెప్పాడు కృష్ణమూర్తి.

"థాంక్సండి ఇందాక పై— వాడు అన్నారు చూశారూ. ఆ పై—పై వాడు యింకా మంచి వాడండి. బహుశా అతనే యితనికి 'రికమండ్' చేసుంటాడు. అయినా నేనెక్కడ పని జేయడానికైనాసిద్ధమే. అండమాన్‌లో పడేసినా ఆనందంగా పని జేయగలను. మరో గుడ్ న్యూస్ ఏమిటంటే అనంతపురం ఇంజినీరింగ్ కాలేజీలో మా అబ్బాయికి సీటొచ్చినట్లు నిన్ననే కమ్యూనికేషన్ వచ్చింది. కాబట్టి అబ్బాయి ఏ హాస్టల్లోనూ వుండి యిబ్బంది పడకుండా హాయిగా మా దగ్గరే వుండి చదువుకుంటాడు ఏమంటారు. ?

ఏమనలేదు. కాదు ఏమనలేకపోయాడు ఆఫీసర్.

తీసుకోండి సార్ కాఫీ చల్లారి పోతుంది .. " అని చెప్పి బయటి కొచ్చేశాడు.

చాలా సేపటిదాకా కోలుకోలేదు ఆఫీసర్ ఆంజనేయులు. ☐